## రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు సౌజన్‌బాబు, నందు

పుల్కల్, అక్టోబర్ 14 : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని బస్వాపూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ 19, అండర్ 14 విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన సీఈసీ సెకండ్ ఇయర్ విద్యార్థి సౌజన్‌బాబు, అండర్ 14కు ఎనిమిదో తరగతి విద్యార్థి నందును పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా, పీడి గాండ్ల రాజు అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా నైపుణ్యతను ప్రదర్శించడం గొప్ప విషయమన్నారు.



పోతులబొగుడలో రాహుల్‌కిరణ్‌ను గజమాలతో సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

## ఘనంగా రాహుల్ కిరణ్ పుట్టినరోజు వేడుకలు

అందోల్, అక్టోబర్ 14: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, డిక్కీసౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చంటి రాహుల్‌కిరణ్ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. పోతుల బొగుడలోని ఆయ న నివాసంలో పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. భారీ గజమాలతో ఊరేగింపు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీతో పాటు వట్‌పల్లి, అందోల్, అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడ్, అల్లాదుర్గం, రాయికోడ్, పుల్కల్, చౌటకూర్, మునిపల్లి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌటకూర్‌లో..**

చౌటకూర్, అక్టోబరు 14: బీఆర్‌ఎస్ యూత్ ఐకాన్, డిక్కీ వైస్ చైర్మన్ చంటి రాహుల్‌కిరణ్ పుట్టినరోజు వేడుకను బీఆర్‌ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని శివంపేట గ్రామ శివారులోని మండల ప్రజాపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అలీం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు రాహుల్‌కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చౌటకూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చౌకంపల్లి శివకుమార్, నాగులపల్లి శ్రీహరి, నాయకులు సదానందారెడ్డి, ఇమ్మయ్య, అశోక్, సంతోశ్, ఏర్పుల రాజేందర్, రమేశ్, ఎర్రోల్ల పోచయ్య, ఎర్రారం దేవదాస్ పాల్గొన్నారు.



శివంపేటలో కేక్ కట్ చేస్తున్న డిక్కీ వైస్ చైర్మన్ రాహుల్‌కిరణ్

## నేడు మల్గిలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన

న్యాల్‌కల్, అక్టోబర్ 14 : మండలంలోని మల్గి గ్రామంలో ఆదివారం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయనున్నట్టు గ్రామ సర్పంచ్ మారుతీయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామంలో అమ్మవారి ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్టించి, కుంకుమార్చన, అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేయనున్నామన్నారు.

# కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీవి మోసపూరిత మాటలు
- ఓట్ల పడ్డాక ముఖం చాటేసే రకాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద, అక్టోబర్ 14 : సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమైందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కరస్‌గుత్తి, గంగారాంతండా, గోవింద్‌తండా, చోక్లతండా, రేక్యానాయక్‌తండా, లక్యానాయక్‌తండాలో అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని ప్రజలకు కోరారు. కొత్తగా ఏర్పడిన నాగల్‌గిద్ద మండలంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు.



గంగారాం తండాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అలవికాని హామీలిస్తున్న కాంగ్రెస్‌ను, ఓట్లు వేసుకున్నక ముఖం చాటేసి బీజేపీని ప్రజలు నమ్మొద్దన్నారు. వారి మభ్యపెట్టే హామీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తండాలకు పంచాయతీగా ఏర్పాటు చేసి గిరిజన ఆత్మగౌరవాన్ని ఆకాశానికి ఎత్తిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇవి ఆషాఢమాషాలు ఎన్నికలు కావన్నారు. అణిచివేతకు అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. ప్రజలు ధర్మ బద్ధంగా ఆలోచించి సుస్థిరత పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. ఆయా తండాలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజురాథోడ్, వైస్ ఎంపీపీ పండరి యాదవ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మేత్రి పండరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



## సప్తపురి శనేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఝరాసంగం , అక్టోబర్ 14 : మండల పరిధిలోని ఏడకులపల్లి గ్రామ శివారులో వెలసిన సప్తపురి శని ఘాట్ ఆలయంలో శని అమావాస్య సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే మానిక్‌రావు స్థానిక నాయకులతో కలిసి శనీశ్వర స్వామి వారిని దర్శించుకుని తైలాభిషేకం నిర్వహించి స్వామి వారికి ఇష్టమైన నల్లని వస్త్రాలను సమర్పించారు. ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బేవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో రొయ్యపిల్లలు విడుదల



మత్స్యకారులకు చేప పిల్లలను అందజేస్తున్న ఇన్‌చార్జి జిల్లా మత్స్యశాఖ అధికారి రంగనాయక్

రాయికోడ్,అక్టోబర్ 14: అంతరించి పోయిన కులవృత్తులకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పూర్వవైభవం వస్తుందని మత్స్యశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి రంగనాయక్ అన్నారు. శనివారం మండలంలోని సింగితం, హస్నాబాద్, కర్చల్ గ్రామాల్లో ఉన్న నదిలో చేప పిల్లలను విడుదల చేయాలని మత్స్యకారులకు అందజేశారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని రిజర్వాయర్, ప్రాజెక్టుల్లో చేప, రొయ్య పిల్లలను వదులు తున్నామన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అనేక సంక్షే మ పథకాలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో వివిధ గ్రామాల మత్స్య కార్మికులు విఠల్, రవికుమార్, బక్కన్న ఉన్నారు.

## శని అమావాస్య సందర్భంగా ఆలయాల్లో పూజలు

మనూరు, అక్టోబర్ 14 : శని అమావాస్య సందర్భంగా ఆలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని బోరంచ, బాదల్‌గావ్, మాయికోడ్ గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రేవప్పయ్య ఆలయంలో కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా బీరిబీ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రాఘు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. శని అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దీంతో పాటు నారాయణఖేడ్ మండలంలోని పంచగామ శనేశ్వరుని ఆలయానికి భారి సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు.

## భవానీమాతను దర్శించుకున్న చైర్‌పర్సన్

చౌటకూర్, అక్టోబరు 14: మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాలో వెలసిన భవానీమాత సేవాలాల్ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి దంపతులు శనివారం పూజలు నిర్వహించారు. భవానీమాత సేవాలాల్ మహారాజ్ దీక్ష పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ చేశారు. బంజారా గిరిజనులు విజయదశమి పండగ ను పురస్కరించుకుని 21రోజుల పాటు మహారాజ్ దీక్ష మాల ధరించారు. వారి కోరిక మేరకు బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాలోని భవానీమాత సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని అన్ని గిరిజన తండాలకు చెందిన వారు పవిత్రమైన మా లాధరణ చేపట్టడం వారికి భగవంతుడిపై ఉన్న భక్తిశ్రద్ధలకు నిదర్శనమన్నారు.



భవానీమాత సేవాలాల్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

## బీఆర్‌ఎస్‌లో చేరిన గిరిజన నాయకుడు

జహీరాబాద్, అక్టోబర్ 14: బీఆర్‌ఎస్‌కు చెందిన నాయకుడు చౌహాన్‌పూల్సింగ్ కాంగ్రెస్‌లో చేరిన 24గంటల్లోనే తిరిగి ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో సొంత పార్టీలో చేరారు. శనివారం సాయంత్రం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జహీరాబాద్ మండలంలోని అర్జున్‌నాయక్‌తండాకు చెందిన చౌహాన్‌పూల్సింగ్ బీఆర్‌ఎస్‌లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు మాయమాటలు చెప్పి పార్టీలో చేరిపించారు. సొంత పార్టీపై ఉన్న అభిమానంతో తిరిగి వచ్చానన్నారు. కార్యాక్రమంలో జహీరాబాద్ ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, బీఆర్‌ఎస్ నాయకులు రామకృష్ణ, తట్టు నారాయణ, హీరు రాథోడ్, మోహన్‌రెడ్డి, గులాబ్ సింగ్ రాథోడ్ ఉన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీకిలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు